17 వ వసంతంలోకి సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 30 నవంబర్ 2023
పేజీలు : 8

## మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



కందుకూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం పోలింగ్ ఉండడంతో ఎన్నికల అధికారులు ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశామని మహేశ్వరం నియోజకవర్గం ఎన్నికల అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. నేడు ఓటింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఓటింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరుగుతుందని వివరించారు. మిగతా 2లో

# ఎన్నికల సమరానికి సర్వం సిద్ధం

- స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
- ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ భారతి హెూలి ఖేరి



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 29):

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరానికి సర్వం సిద్ధమైంది.రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో బుధవారం పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు,ఇతర సామగ్రిని అధికారులు అందజేశారు.. గురువారం జరగనున్న ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజేం ద్రనగర్‌నియోజకవర్గంలోని 542 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా సాగేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీవో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లయ్య తెలిపారు. మిగతా 2లో



## నేడు హాలిడే కాదు...పోల్ డే...

# నేడే పోలింగ్

-ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు -ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ -భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన అధికారులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్29):రాష్ట్ర శాసనసభకు నేడు జరుగనున్న సాధారణ ఎన్నికలకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్దం చేసింది.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిష్పక్షపాతంగా,స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైనట్లు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు.నేడు ఉదయం 7:00 గంటల నుంచి సాయత్రం 5:00 గంటలకు వర కు పోలింగ్ జరుగనుంది.మొదటగా ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 5:30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. మాక్ పోలింగ్‌లో 50 ఓట్లు వేస్తారు.అనంతరం ఈవిఎంలో ఓట్లు,వివి ప్యాట్‌లు పరిశీలించిన తర్వాత వాటిని డిలిట్ చేసి పోలింగ్ నిర్వహించనున్నారు.జిల్లాలోని వికారాబాద్,పరిగి,కొడంగల్,తాండూర్ నియోజకవర్గాల్లో బుధవారం రూట్ల వారిగా ఎన్నికల సామాగ్రిని సంబంధిత అధికారులకు అందజేశారు.వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రిని పట్టణంలోని మేరీ నాట్ పాఠశాల నుంచి పంపిణీ చేశారు.వికారాబాద్‌లో పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,ఎస్పీ కోటిరెడ్డి పరిశీలించారు.పరిగి నియోజకవర్గానికి చెందిన పోలింగ్ సామాగ్రిని పరిగి పట్టణంలోని మిని స్టేడియం నుంచి పంపిణీ చేశారు.పరిగిలో పోలింగ్ సామాగ్రి పంపిణీని కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు.కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రిని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పంపిణీ చేశారు.తాండూరు నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రిని పట్టణంలోని జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన కేంద్రాల్లో గట్టి బందోబస్తుతో పాటు పారదర్శకంగా పోలింగ్ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.జిల్లాలో 1133 పోలింగ్ కేంద్రాల్లో 9,60,376 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.అందులో 4,77,528 మంది పురుష ఓటర్లు,4,82,808 మంది మహిళ ఓటర్లు,40 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

-రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలి -ఉదయం 7 గంటలకు ఖచ్చితంగా పోలింగ్ ప్రారంభించాలి -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి -వికారాబాద్‌లోని మేరినాట్ పాఠశాలలో పోలింగ్ సామాగ్రి పంపిణీని పరిశీలించిన కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్29):పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు.బుధవారం వికారాబాద్ మెరీనాట్ స్కూల్లో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలింగ్ విధులను నిర్వహించే అధికారులందరూ సమిష్టిగా పనిచేసే పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లిన వెంటనే తమ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను సమకూర్చుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున సిబ్బంది ఉదయం ఐదు గంటలకు కేంద్రాల్లో ఉండాలని తెలిపారు. ఉదయం 5-30 గంటలకు మాక్ పోలింగ్ ఖచ్చితంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. మాక్ అనంతరం సిఆర్సి చేసి, వి ప్యాట్ ల నుండి స్లిప్పులను తొలగించి మాక్ పోలింగ్ సర్టిఫికేటు ఇవ్వాలని తెలిపారు. ఉదయం ఏడు గంటలకు తప్పనిసరిగా పోలింగ్ ను మొదలు పెట్టాలని ఆయన తెలిపారు. పోలింగ్ క్రమంలో రెండు గంటలకు ఒకసారి చొప్పున కచ్చితమైన రిపోర్టును ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలు ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ ను చదువుకుంటూ పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వివిధ శాఖలు కూడా అప్రమత్తంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ, ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ, స్వీప్ నోడల్ అధికారి మల్లేశం, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, జెడ్పి డిప్యూటీ సీఈవో సుభాషిని, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సమరానికి సర్వం సిద్ధం





**మొదటిపేజీ తరువాయి...** ఈ ఎన్నికల్లో నియోజకవర్గంలో 1084 ఈవీఎంలను ఉపయోగిస్తున్నారు.పోలింగ్ కేంద్రంలోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేశారు.ఎన్నికలకు సంబంధించి 6000 మంది సిబ్బంది, 9,000 మంది పోలీస్ బలగాలు ఎన్నికల్లో పాలుపంచుకుంటున్నారు.41 సెక్టోరల్ ఆఫీసర్లను నియమించారు.ప్రతి సెక్టోరల్ ఆఫీసర్ కు 4 నుండి 18 పోలింగ్ సెంటర్లు కేటాయించారు.మరి కొంతమంది సిబ్బందిని రిజర్వులో ఉంచారు.వీటితోపాటు 20% అదనంగా సామాగ్రిని అందుబాటులో ఉంచారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఈవీఎం, వీవీప్యాట్ ల పంపిణీకి అధికారులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.ఈ ఏర్పాట్లను ఈవీఎం పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హోలీ భారతి ఖేరి పరిశీలించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కె.రవికుమార్, వేణుగోపాల్, గోవర్ధన్, నాగమణిలకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.రాజేంద్రనగర్ లోని 13 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.ఈ పోలింగ్ కేంద్రాలలో అదనపు 6 కేంద్ర బలగాలతో పాటు 300 మంది ఆంధ్ర పోలీసులు,100 మంది ఆర్మీ ఫోర్సు,ఏపీఎస్పీ ఫోర్స్ 100 మంది స్థానిక పోలీస్ సిబ్బంది విధుల్లో పాల్గొంటారు.వీరితోపాటు అదనపు డీసీపీలు,ఏసీబీలు సీఐలు ఎస్ఐలు భాగస్వాములుగా ఉంటారు.★ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 41 రూట్లలో 542 పోలింగ్ కేంద్రాలకు పోలీసు భద్రతతో ఈవీఎం, వీవీప్యాట్ లను తరలించారు.నియోజకవర్గంలో మొత్తం 5,82,114 ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 3,03,146 కాగా, లు 2,78,924 ఇతరులు 44 మంది ఉన్నారు.రాజేంద్రనగర్ లోని 132 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.ఈ పోలింగ్ కేంద్రాలలో అదనపు 6 కేంద్ర బలగాలతో పాటు 300 మంది ఆంధ్ర పోలీసులు,100 మంది ఆర్మీ ఫోర్సు,ఏపీఎస్పీ ఫోర్స్ 100 మంది స్థానిక పోలీస్ సిబ్బంది విధుల్లో పాల్గొంటారు.వీరితోపాటు అదనపు డీసీపీలు,ఏసీబీలు సీఐలు ఎస్ఐలు భాగస్వాములుగా ఉంటారు.మొత్తం 26 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో తమ భవితవ్యం తేల్చుకోనున్నారు.పోలింగ్ కేంద్రం లోపల, బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది.ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా జరుగుటకు పొలిటికల్ పార్టీలు,ప్రజలు సహకరించాలని ఆర్డీవో కోరారు. ★ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హోలీ భారతి ఖేరి...ప్రజాస్వామ్య పండుగ కోసం సర్వం సిద్ధమైంది. రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హోలీ భారతి ఖేరి,ఇతర ఉన్నత అధికారులతో కలిసి పరిశీలించారు.పోలింగ్‌కు సంబంధించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.పంపిణీ చేసిన సామగ్రి తనిఖీ చేసుకొని తీసుకెళ్లాలన్నారు. ప్రజలంతా ప్రలోభాలకు గురి కాకుండా ఓటు వేయాలని కోరారు.పోలింగ్ కోసం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ★ ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...ఎన్నికల్లో ఓటర్లంతా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన వాతావరణం కల్పించాలని రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.



# పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి హైదరాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ పరిశీలించారు.

ముందుగా జిల్లా ఎన్నికల అధికారి అరోరా లీగల్ సైన్స్ అకాడమీలో ఏర్పాటు చేసిన బహదూర్ పుర నియోజకవర్గం డి.ఆర్.సి సెంటర్ ను పరిశీలించారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం కోఠి మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన గోషామహల్ నియోజకవర్గం డి ఆర్ సి సెంటర్, అదేవిధంగా యూసుఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల డి ఆర్ సి సెంటర్, సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ లో ఏర్పాటు చేసిన యకుత్ పుర డి.ఆర్.సి సెంటర్, కమలా నెహ్రూ పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేసిన చార్మినార్ నియోజకవర్గం డిఆర్ సి సెంటర్ లను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఖైరతాబాద్, జూబిలీ హిల్స్ నియోజకవర్గాల డి ఆర్ సి సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తో పాటు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు.

# మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి...** మొత్తం పోలింగ్ కేంద్రాలు 511 ఉన్నాయని, ఈవీఎంలు 542 పంపించడం జరిగిందని సిబ్బంది 3300 ఎన్నికల సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 5,46, 577 ఉండగా అందులో పురుషులు 2,81,203, మహిళలు 2,65 307 ఓటర్లు ఉన్నారన్నారు. సరూర్ నగర్ లో 1,25 788, బాలాపూర్ లో 3,03,804, మహేశ్వరం మండలంలో 65,945 కందుకూరు మండలంలో 51044 ఓటర్లు ఉన్నారన్నారు. పోలింగ్ బూత్ లు సరూర్నగర్ లో 133 బాలాపూర్ మండలంలో 245, మహేశ్వరం మండలంలో 72, కందుకూరు మండలంలో 61 బూతులు ఉన్నాయి. ఇబ్రహీంపట్నం మంగళ్ పల్లి పరిధిలోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి, నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఓ రైస్‌మిల్లు వద్ద ట్రాక్టర్ రివర్స్ తీస్తుండగా ప్రమాదవశాత్తు మహిళను ఢీకొన్న ఘటనలో సదరు మహిళ అక్కడికక్కడే మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. సంఘటన గురించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం పెద్దవేములోనిబావితాండకు చెందిన రామావత్ సునిత (24) తన కుటుంబీకులతో కలిసి బుధవారం కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని సప్తగిరి రైస్‌మిల్లుకు వడ్లు తీసుకొని రాగా అక్కడే ఒక ట్రాక్టర్ డ్రైవర్ ఎలాంటి ఇండికేటర్ వేయకుండ అతివేగంగా వెనుకాల ఉన్న సునితను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సునితకు బలమైన రక్తగాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు సి.ఐ తెలిపారు. ఈమేరకు మృతురాలి భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

## ఆనాటి ఉద్యమ చైతన్యాన్ని మరొకసారి గుర్తుకు తెచ్చుకోవాలి : కేటీఆర్



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ దీక్షా దివస్ గా ప్రతి సంవత్సరం తెలంగాణ ఉద్యమ కాలం నాటి పోరాట పటిమను గుర్తు చేసుకుంటున్న బీఆర్ఎస్, తాజా ఎన్నికల నిబంధనల నేపథ్యంలో దీక్షా దివస్ ను ఘనంగా నిర్వహించలేకపోతుంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి సరిగ్గా నేటికి 14 సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా పురస్కరించుకొని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రారంభించి స్వయంగా రక్త దానం చేసారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆనాటి ఉద్యమ చైతన్యాన్ని మరొకసారి గుర్తుకు తెచ్చుకోవాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని కేటీఆర్ పేర్కొన్నారు. నేడు ఆనాటి ఉద్యమ చైతన్యాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకుందామని అన్నారు. దేశాభివృాఎద్ధికి.. తెలంగాణను ఒక మోడల్‌గా నిలిపేందుకు ఆ రోజు బీజం పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముషీరాబాద్‌లో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన జాతీయనేతలు...



బీజేపీ పార్టీః ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి పూసరాజుకు గొప్పమద్దతుగా ఏకంగా దేశప్రధాని నరేంద్ర మోడి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద రోడ్‌షో ప్రారంభించడం విశేషం. ఆర్టీసీ క్రాస్‌రోడ్ నుండి కాచిగూడ వరకు పీఎం పాదయాత్రలో పాల్గొనడం బీజేపీ శ్రేణుల్లో జోష్ నింపింది. రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్, ఎంపీ జి.కిషన్‌రెడ్డిలు పీఎం వెంట ఉన్నారు. కానీ బీజేపీ అభ్యర్థి పూసరాజు ఆర్టీస్‌క్రాస్ రోడ్ స్వాగత వేదికపైనే ఉండిపోవడం జరిగింది ప్రోటోకాల్ వల్ల ఇలా అయ్యిందని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఇది కొంచెం నిరాశను మిగిల్చినా అభ్యర్థి పూసరాజు మాత్రం కార్యకర్తల జోష్‌ను చూసి ఎంతో సంబరపడటం,సంతృప్తి చెందడం కన్పించింది. పీఎం మోడి వెళ్ళాక అభ్యర్థి పూసరాజును అభినందనలతో శుభా కాంక్షలతో పార్టీశ్రేణులు తరలి రావడం సంతోషాన్ని కల్గించింది. బీజేపీ అగ్రనేత ఫడ్నవీస్ ముషీరాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనప్పారు .సినీనటి కుష్బూ బీజేపీ ప్రచారంలో పాల్గొన్నారు. జనసేన, ఎంఆర్‌పీఎస్ లు బీజేపీ అభ్యర్థి పూసరాజుకు మద్దతుగా నిలిచాయి. ఏపీ నుండి వచ్చిన బీజేపీ నేతలు ,కేంద్ర నుండి వచ్చిన ఐఐటీ విద్యార్థులు, కర్ణాటక నుండి వచ్చిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఎన్నికల వ్యూహాలకు పదును పెట్టడం జరిగింది. జీహెచ్‌ఎంసీఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్లు బీజేపీ వెంట నడిచారు.



బీఆర్‌ఎస్ ః ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి .ప్రస్తుత ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఎన్నికల ప్రచారానికి జోష్ నింపినవారు మంత్రి కేటీఆర్ .రోడ్ షోతో మంత్రి కేటీఆర్ పార్టీశ్రేణులకు నూతన ఉత్సాహాన్ని ఇచ్చిరు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, యువనేత సాయికిరణ్‌యాదవ్‌లు అందుబాటులో ఉంటూ ముఠా గోపాల్ ప్రచారంలో కలసి నడిచారు. ముందుగానే బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ముఠాగోపాల్‌ను ప్రకటించడంతో పలు ఆత్మీయ సమ్మేళనాలకు వారు హాజరయ్యారు. ఎమ్మెల్సీ ప్రభాకర్ అభ్యర్థి ముఠాగోపాల్ వెంటే ఉంటూ ఎన్నికల వ్యూహాలకు పదును పెట్టారు. సినీనటుడు రోషం బాలు బీఆర్‌ఎస్ వెంట నడిచారు.ప్రచారంలో తోడుగా నిలిచాడు.




కాంగ్రెస్ః ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ మందడి అంజన్‌కుమార్ యాదవ్‌కు ముషీరాబాద్‌లో ప్రచారానికి ముషీరాబాద్‌కు వచ్చిన వారు –కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య,కన్హయ్యలు ప్రచారం చేసారు. రాహుల్ గాంధీ సిటీసెంట్రల్ లైబ్రరీలో చదువుకునే విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల విద్యానేపథ్యాలను కుటుంబ నేపథ్యాలను లోతుగా అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగాలను కాంగ్రెస్ ఇస్తుందని అందరికి ఏ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యంకాదని, అందుకోసం స్వీయ ప్రతిభా సామర్థ్యాలను ,నైపుణ్యాలను సొంతం చే<sup></sup>సుకోవాలని రాహుల్ విద్యార్థులకు సలహాఇచ్చారు. ప్రోటాకల్ పక్కన పెట్టి విద్యార్థులతో ముచ్చటించడం ముషీరాబాద్ ప్రజల, విద్యార్థుల మనసును దోచుకుందనడంలడ సందేహం లేదు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బావార్చిలో బిర్యాని తిని రాహుల్ గాంధీ అందరిని ఆశ్చర్యపరిచాడు. కాంగ్ర్ స్ శ్రేణుల్లో ఈ సంఘటన జోష్ నింపింది. పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్‌కు కూడా సమాచారం ఇవ్వకుండా రాహుల్ ముషీరాబాద్‌కు రావడం ఆశ్చర్యానికి గురిచేసింది.తెలంగాణ జనసమితి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఎన్నికల ప్రచారంలో జాతీయ నేతలు ముషీరాబాద్‌కు తరలి వచ్చి వారి పార్టీల అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు. తమ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలని ప్రజలను కోరారు .ప్రధాని నరేంద్రమోడి, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఈ ఎన్నికల వేళ వారి అభ్యర్థులకు మద్దతుగా రావడం విశేషం.త్రిముఖ పోటీ ఉన్న నేపథ్యంలో ఏ పార్టీకి ఏ జాతీయనేతలు వచ్చారో చూద్దాం..!!

అన్ని పార్టీలుః స్థానిక కులసంఘాలు, ముస్లీం మైనార్టీలు, క్రిస్టియన్లు ,కాలనీ వీఐపీలు,నేతలు, అపార్ట్‌మెంట్ కమిటీలు, బస్తీల్లో కీలకనేతలను అన్ని పార్టీల అభ్యర్థులు తమ వైపు తిప్పుకోవడానికి ప్రయిత్నించారు. పార్టీ అభ్యర్థుల కుటుంబసభ్యులు తనయులు, సతీమణులు, అన్నాతమ్ముడ్లు, ఆత్మీయులు,స్నేహితులు ..ఇలా అందరూ ఆయా పార్టీలకు ప్రచారంలో ముందునడిచారు.తెలంగాణ కలసాకారం అయ్యాక బీఆర్‌ఎస్‌ను ఢీకొట్టే బలమైన గొంతుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ నిలిచారు. రాష్ట్రప్రజలు ,నగర వాసులు బండిసంజయ్‌కు ఎమోషినల్‌గా టచ్ అయ్యారు. దీంతో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీ అధికస్థానాలు గెలిచింది.అప్పుడు రాష్ట్రంలో త్రిముఖ పోటీ ఏర్పడింది. అధికారపక్షం బీఆర్‌ఎస్ కాగా, ప్రతిపక్షాలుగా కాంగ్రెస్ ,బీజేపీలు నిలిచాయి. ఒక సందర్భంలో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని ప్రజల్లో కల్గించారు. జాతీయస్థాయిలో బీజేపీ వ్యూహాల వల్ల రాష్ట్రానికి బీజేపీ అధ్యక్షుడిని మార్చారు.తాత్కాలిక మార్పుకాకుండా దీర్ఘకాలిక మార్పుకోసం బీజేపీ బీసీ సీఎం, ఎంఆర్‌పీఎస్ డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తెరపైకి తీసుకువచ్చింది. ఎన్నికల ముందు త్రిముఖ పోటీ గా ఉన్న రాష్ట్రంలో బీజేపీకి బలమైన గొంతు సంజయ్ లేకపోవడంతో ,ఎమోషినల్ టచ్ లేకపోవడంతో పోటీ ద్విముఖంగా మారి బీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్సే అనేది అనివార్యంగా ముందుకు వచ్చింది అదే 'గాలి 'అని ప్రచారంగా మారింది. ఆ గాలిని పరిగణనలోకి తీసుకుంటే ముషీరాబాద్‌లో ద్విముఖ పోటీనే అవుతుంది.ఐతే జాతీయనేతల ప్రచారం అంతా రానున్న లోక్‌సభ ఎన్నికల వ్యూహంగానే సాగిందనేది వాస్తవం. బీఆర్‌ఎస్ ప్రచారం మాత్రమే తెలంగాణరాష్ట్రం చుట్టూ సాగింది. కానీ గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం టీఆర్‌ఎస్ గెలిచాక ఈ ఐదేళ్ళల్లో టీఆర్‌ఎస్ జాతీయ రాజకీల వైపు వెళ్ళి ఏకంగా టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్ మార్చి జాతీయ రాజకీయాల్లోకి అడుగిడిన అనంతరం తెలంగాణ సెంటిమెంట్ అంత బలంగా ప్రజల్లోకి పోవపడం లేదనే వాస్తవం బీఆర్‌ఎస్ అధినేతలు ఇంకా గుర్తించిన్నట్లు లేదు. జాతీయ రాజకీయాల్లోకి పోతామన్న బీఆర్‌ఎస్ అధినేతలు అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం సెంటిమెంట్‌ను రగిల్చడానికే ప్రయిత్నించారు. కానీ ఇప్పటికీ ప్రజల్లో తెలంగాణ సెంటిమెంట్ బలంగానే ఉంది. తెలంగాణ ఇచ్చినపార్టీ తామేనని కాంగ్రెస్ ప్రజల నుండి మద్దతును పొందడానికి ప్రయత్నిస్తుంది. కానీ స్థానికుడైన బీజేపీ అభ్యర్థి పూసరాజుకు బలమైన ఓటుబ్యాంకు ఉండటంతో ఇక్కడ త్రిముఖ పోటీ అనివార్యంగా మారిందనడంలో సందేహంలేదు!మరి పోలింగ్‌లో ప్రజలు ఎటువైపు మొగ్గుతారో ఓట్లు ఎటు వేస్తారో చూడాలి.సీపీఐ(ఎం)నుండి

ఎం. ఎం.దశరథ,బీఎస్పీ నుండి పోచగారి నరేందర్ తమ స్థాయిలో ఎన్నికల ప్రచారం చేసారు.పాదయాత్రలు, ఎన్నికల ప్రచార రథాలతో సందడి లేపారు.ముషీరాబాద్ బరిలో 33మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం ఓటర్లు 301788,ఇందులో పురుషులు–155108,మహిళా ఓటర్లు–146607,ఇతరులు 13మంది ఉన్నారు.సీనియర్‌సిటిజన్లు–6780మందికాగా 18–20సంవత్సారాలు గల యువత 4568ఉన్నారు. దివ్యాంగులు–1659 ఉన్నారు.పోలింగ్ బూతుల సంఖ్యం289 ఉన్నాయి.పోలింగ్ కేంద్రాల సంఖ్య 105ఉన్నాయి. స్థానిక బీజేపీ నేత పూస శ్రీకృష్ణ చెప్పిన్నట్లు సామాన్యులే తెలివైన వాళ్ళని, అపార జీవిత అనుభం, నిత్యం ఎదుర్కోనే జీవనపోరాటాలు నేతను ఎవరిని గెలిపించాల్లో వారికి తెలుస్తుందన్నారు. దాని వల పరిణితిగల ముషీరాబాద్‌లో సామాన్యులు ఎవరిని గెలిపిస్తారో చూద్దాం!(తంగెళ్ళపల్లి .కనకాచారి)

## ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లతో ప్రేమ పదిలం - అరుదైన ప్రేమ, ప్రత్యేక రిలేషన్ షిప్ కోసం..



హైదరాబాద్, మేజర్ న్యూస్: వివాహం అనేది జీవితంలో మరుపురాని ఘట్టం. వివాహ బంధంతో ఒక్కటయ్యేందుకు యువతీ యువకులు ఉవ్విళు ్లరుతుంటారు. ఈ అద్భుతమైన క్షణాలను అపురూ పంగా మలుచుకునేందుకు 'పీజీఐ' ప్లాటినం లవ్ బ్యాండ్‌లు సిద్ధంగా ఉన్నాయి. ఈ శీతాకాలం వివాహాల కోసం ప్రత్యేక సేకరణ కలదు. ఈ అద్భుతమైన ప్లాటినమ్ బ్యాండ్‌లతో ఒకరికి ఒకరు సపోర్ట్ గా ఉండవచ్చు. జ్ఞాపకాలను పదిల పర్చుకోవచ్చు. అరుదైన ప్రేమను ప్లాటినమ్ తో మరింత బలపర్చుకోవచ్చు. నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం రెండు బిలియన్ సంవత్సరాల క్రితం ఉల్క క్రాష్ ద్వారా భూమిపైకి వచ్చింది. ఈ విలువైన లోహం ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రదేశాలలో మాత్రమే ఉంది. ఇది బంగారం కంటే 30 రెట్లు అధికం. ఇది అద్భుత సమయాలలో మరింత ఆకర్షణ పెంచుతుంది. కపుల్స్ ప్రేమ తాలుకా బలానికి ప్రతిరూపంగా ఉంటుంది. సహజమైన తెల్లటి మెరుపు ఎప్పటికీ అలానే ఉంటుంది. జంటలు తమ జీవితంలో ఒకరికి ఒకరు మంచి సమయాల్లోనే కాకుండా కఠినమైన సమయాల్లో కూడా తమ మధ్య ఉన్న బంధాన్ని పదిలపర్చుకుంటారు.

ప్లాటినం సహజసిద్ధమైన నాణ్యతను కలిగి ఉంటుంది. ఎందుకంటే, ఇది వజ్రాలు, ఇతర విలువైన రాళ్లతో ఉంటుంది. దాని సహజమైన తెలుపుతో ప్రకాశిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినమ్‌లో వేసిన ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రేమకు చిహ్నం. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవించుకోవడం, ఒకరి విజయాలలో సంతోషించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం చాలా ముఖం. రిలేషన్ షిప్ ఎప్పుడూ ప్రత్యేకమైనదే. ప్రత్యేక క్షణాలను, వార్షికోత్సవాలను ప్రత్యేకంగా జరువుకోవాలి. రిలేషన్ షిప్ ప్రయాణంలో ప్రతి మైలురాయి విలువైనది, ప్రతిష్టాత్మకమైనది. సంవత్సరం ఎండ్ అవుతున్నప్పుడు ఈ బంధాన్ని మరింత బలపర్చులోవాలి. అందుకు ప్లాటినం లవ్ బ్యాండ్‌ల తాజా సేకరణ ఎంచుకోవడం ఉత్తమ ఎంపిక అవుతుంది. ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ఎదుటి వారి లోపాలలో గల అందాన్ని వెతికే మీ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. అందరూ పరిపూర్ణంగా ఉండాలని అనుకోవడం అత్యాశే అవుతుంది. అయినా ఒకరిని ఒకరు ప్రేమించుకోవాలని, అంగీకరించాలని తెలియజేసినట్లు అవుతుంది. ప్లాటినమ్.. వజ్రాలపై సురక్షితమైన పట్టుతో విలువైన లోహం. ప్లాటినం లవ్ బ్యాండ్‌లతో అరుదైన ప్రేమను గుర్తించండి. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రేమ ఒక శక్తిగా నిలుస్తుందని గ్రహించండి. మీరు గ్రహించిన క్షణంలో ఇక అన్ని ఆనంద క్షణాలే. మీ ప్రేమ మీ ప్రపంచాన్ని ఎలా ప్రకాశవంతం చేస్తుందో సూచించడానికి ఈ లవ్ బ్యాండ్‌లు ఒక సూచిక. ప్లాటినం లవ్ బ్యాండ్‌లు మీ ప్రేమ తాలుకా తిరుగులేని శక్తికి ప్రతీకగా ఉండనుంది.

ఈ లవ్ బ్యాండ్‌లు సమకాలీన డిజైన్‌తో గ్రీకు మూలాంశాలను మిళితం చేశాయి. ఇందులో మీ



ప్రేమ హృాఎదయంలో ఉన్న సత్యాన్ని సూచించే స్టడ్‌డెడ్ సెంటర్‌తో సహా 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడింది. విలువైన ఆభరణాలలో అత్యున్నత ప్రమాణాలలో ఇది ఒకటి. ప్లాటినం నిజంగా అరుదైనది. ఈ ప్లాటినం లవ్ బ్యాండ్‌లు మీ ప్రేమను ఎంకరేజ్ చేయడంలో ముందుంటుంది. పీజీఐ ఇండియా ద్వారా ప్లాటినం డేస్ ఆఫ్ లవ్ భారతదేశంలోని ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్‌లలో అందుబాటులో ఉన్నాయి. అద్భుతంగా రూపొందించిన ప్లాటినం లవ్ బ్యాండ్‌ల క్యూరేటెడ్ ఎంపికను అందిస్తుంది. ప్లాటినమ్ గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) గురించిప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) అనేది గ్లోబల్ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను ప్లాటినమ్‌కు కొత్త డిమాండ్ మూలంగా అభివృాఎద్ధి చేయాలనే దృాఎష్టితో మార్కెటింగ్ సంస్థ. ఇది 1975లో చైనా, భారతదేశం, జపాన్, యూఎస్ఏ నాలుగు కీలకమైన ఆభరణాల మార్కెట్‌లలో వినియోగదారులు, వాణిజ్య కార్యక్రమాల ద్వారా ప్రపంచ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను పెంచడానికి అంకితమైన ప్రత్యేక బృాఎందాలతో రూపొందించబడింది.



హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తి కుమారుడు రోహిత్ వివాహం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వైభవంగా జరిగింది. రోహిత్–వైష్ణవిల వివాహం కు రాష్ట్రగ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డా. అయాచితం శ్రీధర్, ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## నేడు ఓటుహక్కు వినియోగించుకోనున్న సినిమా సెలబ్రటీస్

జూబ్లీహిల్స్,మేజర్ న్యూస్ :జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ (పోలింగ్ బూత్ 164): విజయ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ ,శ్రీకాంత్ ఎఫ్ఎన్సీసీ (పోలింగ్ బూత్ 164): రాఘవేంద్రరావు, జీవిత, రాజశేఖర్ ఎఫ్ఎన్సీసీ(పోలింగ్ బూత్ 160): విశ్వక్సేన్ పోలింగ్ బూత్ 166: దగ్గుబాటి రాణా, సురేశ్ బాబు, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ (పోలింగ్ బూత్ 165): మహేశ్బాబు, నమ్రత ,మంచు మోహన్బాబు, విష్ణు, లక్ష్మి, మనోజ్ జూబ్లీహిల్స్ క్లబ్ (పోలింగ్ బూత్ 149): చిరంజీవి, సురేఖ, రాంచరణ్, ఉపాసన , నితిన్ ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ(పోలింగ్ బూత్ 157): రవితేజ ఓబుల్రెడ్డి స్కూల్(పోలింగ్ బూత్ 150): జూనియర్ ఎన్టీఆర్, ప్రణతి బీఎస్ఎన్ఎల్ సెంటర్ (పోలింగ్ బూత్ 153): అల్లు అర్జున్, స్నేహారెడ్డి ,అల్లు అరవింద్, అల్లు శిరీష్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్(పోలింగ్ బూత్ 151): నాగార్జున, అమల, నాగచైతన్య, అఖిల్ మణికొండ: ప్రభాస్, అనుష్క, వెంకటేశ్, బ్రహ్మానందం రోడ్ నెం.45, జూబ్లీహిల్స్ ఆర్థిక సహకార సంస్థ: అల్లరి నరేశ్ యూసఫ్గూడ చెక్పోస్టు ప్రభుత్వ పాఠశాల: తనికెళ్ల భరణి

# మాడ్గుల మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**-మండల వ్యాప్తంగా మొత్తం 50 పోలింగ్‌బూత్‌ల్లో ఒక్కో బూత్‌కు 5మంది చొప్పున 250మంది సిబ్బంది కేటాయింపు : ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి /తహసీల్దార్ నిరంజన్‌రావు -పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు : సి.ఐ. రాజశేఖర్**







మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): మాడ్గుల మండలంలో 43879 మంది ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు అధికారులు పూర్తి ఏర్పాట్లుగావించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 50 పోలింగ్ బూత్‌లను ఏర్పాటుచేసి ఒక్కో పోలింగ్ బూత్‌కు ఒక ప్రిసైడింగ్ అధికారి, మరో సహాయ ప్రిసైడింగ్ అధికారితో పాటు ఒక మైక్రో అబ్జర్వర్, ఇద్దరు భద్రతా సిబ్బంది చొప్పున మొత్తంగా 250మందిని కేటాయించినట్లు మాడ్గుల తహసీల్దార్, ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి కె. నిరంజన్‌రావు తెలిపారు. ఇప్పటికే మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో పాటు సిబ్బంది చేరుకోవడం జరిగిందని, ప్రజలంతా ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల లోపు పోలింగ్ బూత్‌లలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన 7 గ్రామాలలో ఒక అడిషనల్ ఎస్.పి, మరో డిఎస్‌పి పర్యవేక్షణలో ఒడిస్సా రాష్ట్రం నుండి వచ్చిన 50మంది అధికారులతో పాటు 70మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు బలగాలతో భద్రతా ఏర్పాట్లుచేయడం జరిగిందని మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. రాజశేఖర్ తెలిపారు. అదే విధంగా మండలవ్యాప్తంగా ప్రజలు తమ ఓటుహక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేందుకు నలుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, 6మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 100మంది సివిల్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులతో పకడ్బందీ ఏర్పాట్లుగావించినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా 50 పోలింగ్ బూత్‌లను 4 క్లస్టర్‌లుగా ఏర్పాటుచేసి ప్రత్యేక నిఘాతో భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలంతా ఎలాంటి అపోహలకు గురి కాకుండ ప్రశాంత వాతావరణంలో, నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగిం చుకోవాలని ఈ సందర్భంగా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి నిరంజన్‌రావు, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌లు కోరారు.

# ఆధ్యాత్మికం ..ఓ శాంతి యజ్ఞం - అయ్యప్పస్వామి ఆలయంలో జర్నలిస్ట్ కె.పి పూజలు







నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): కులమేదైనా, మతమేదైనా, ఏ సంప్రదాయంలో చేసినా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఒక శాంతి యజ్ఞం లాంటివని జయభేరీ ఛానెల్ అధినేత ఎం.డి ఖాజాపాషా అన్నారు. కొత్తూర్ అయ్యప్పస్వామి ఆలయాన్ని బుధవారం ఆయన సందర్శించి అయ్యప్పమాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఎన్నో ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నాయని, అలాగే ఆధ్యాత్మిక చింతన పడితే తప్పులకు దుర్మార్గాలకు దూరంగా ఉండడం ఫలితంగా శాంతి స్థాపన జరుగుతుందని ఆయన వెల్లడించారు. హిందూ దైవాలైనా, అల్లా అయినా, క్రీస్తు అయినా ఎదుటి మనిషికి సాయం చేయాలని, సమాజం కోసం పాటుపడాలని, శాంతి మార్గంలో నడవాలని చెపుతాయని కె.పి అన్నారు. మతాల పేరిట ఒకరినొకరు దూషించుకోకుండా ఒకరి మతాలను వేరొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగితే కులాల మధ్య, మతాల మధ్య సమభావన ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ భక్తులు వాయిలాల హరిజీవన్, బంటారం దర్శన్‌గౌడ్, జంగయ్య గౌడ్, వడ్ల రమేష్, చించోటి కృష్ణ , కావలి ప్రభాకర్, భాస్కర్, నిరంజన్ గౌడ్ తదితరులు జర్నలిస్ట్ ఖాజాపాషను శాలువాలతో సత్కరించి అయ్యప్ప ప్రసాదం అందజేశారు.

# నాగిల్లలో విద్యుద్ఘాతానికి కిరాణషాపు దగ్ధం

**ప్రమాదంలో కాలి బూడిదైన రూ.2లక్షల విలువైన వస్తు సామాగ్రి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన వడ్డెమోని కుమార్ అనే దళిత యువకుడికి చెందిన కిరాణషాపులో బుధవారం వసాయంత్రం విద్యుద్ఘాతం సంభవించి సుమారు 2లక్షల రూపాయల విలువైన వస్తు సామాగ్రి దగ్ధమైనట్లు బిఆర్‌ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, గ్రామస్థులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్ కుటుంబపోషణకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి కిరాణషాపును నిర్వహించుకొంటుండగా అనుకొని విధంగా షార్ట్‌సర్క్యూట్‌కు గురవ్వడం పట్ల గ్రామస్థులంతా విచారం వ్యక్తం చేస్తున్నారు. కాగా విద్యుద్ఘాతం సంభవించే సమయంలో కుమార్ మాల్ పట్టణంలో కిరాణసామాన్ల కొనుగోలు నిమిత్తం వెళ్ళగా అనుకోని విధంగా ప్రమాదం చోటుచేసుకొని కిరాణషాపులోని ఫ్రిడ్జ్, ఫ్యాన్‌తో పాటు ఇతర కిరాణసామాగ్రి కాలి బూడిదైనట్లు గ్రామస్థులు వివరించారు. ఈమేరకు విద్యుద్ఘాతానికి గురై షాపులోని వస్తు సామాగ్రిని నష్టపోయిన వడ్డేమోని కుమార్‌ను విద్యుత్‌శాఖపరంగా ఆదుకోవాలని బిఆర్‌ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, గ్రామస్థులు కోరారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



కందుకూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): కందుకూరు మండల కేంద్రంలో అయ్యప్ప మహా పడిపూజ బుధవారం వైభవంగా నిర్వహించారు. కేశవ గురుస్వామి అమృత హస్తాలతో కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో మీగడ చెన్నకేశవ ముదిరాజ్ గురుస్వామి 18వ మహా పడిపూజ లో భాగంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమారస్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. స్వాములు శరణు ఘోషల మధ్య భజనలు, కీర్తనలు పాడుతూ ప్రత్యేక పడిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి,ఏనుగు జంగారెడ్డి లు అయ్యప్ప ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు గురు స్వాములు పంటల శ్రీనివాస్ గురు స్వామి సురేందర్ రెడ్డి మీగడ రవీందర్ కే ప్రభాకర్ సాయి కిరణ్ మహేందర్ జంగయ్య కే బాబు గౌడ్ దేవేందర్ ప్రజా ప్రతినిధులు నాయకులు, వివిధ ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫుడ్ ఫౌంఫ్యూచర్ డేషన్ కంట్రీ డిలైట్ కలిసి ఆరోగ్య ప్రచారం



మాదాపూర్,మేజర్ న్యూస్ : 8-5-1-0 నియమం అనేది పాఠశాలకు వెళ్లే పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి సంబంధించిన పోషకాహారం, వ్యాయామం, విశ్రాంతి అంశాలను కలిగి ఉంటుంది.పాఠశాలకు వెళ్లే పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో, 8-5-1-0 (లేదాఆరోగ్య సిద్ధాంతం లేదా ఆరోగ్య మంత్రం లేదా ఆరోగ్య సూత్రం) ఆరోగ్య నియమం ప్రవేశపెట్టబడింది. పిల్లలకు సరైన ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్‌ను అందించే పద్ధతులపై దృాఎష్టి సారిస్తూ ఈ నియమాన్ని రూపొందించారు. పోషకాహారం, వ్యాయామం, విశ్రాంతికి సంబందించిన ఈ నియమావళి, పిల్లల సంక్షేమంలో పెద్ద మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పాటు, పిల్లలకు ఆరోగ్య సంబంధిత మార్గనిర్దేశం చేసేందుకు దేశవ్యాప్తంగా ఉన్న తల్లిదండ్రులు, పాఠశాల అధికారులకు ఒక ఆచరణాత్మక సాధనంగా ఉపయోగపడుతుంది. ఫుడ్ ఫ్యూచర్ ఫౌండేషన్ మరియు కంట్రీ డిలైట్ కలిసి హైదరాబాద్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ చర్చ సమావేశంలో 20 మందికి పైగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఈ వినూత్న మరియు ఆచరణాత్మక నియమం గురించి చర్చించారు. 8 నియమం, ప్రతిరోజూ కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలని సిఫార్సు చేస్తోంది. రూల్ ఆఫ్ 52, సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుంది మరియు ప్రతిరోజూ ఐదు సేర్విన్లు (400) పండ్లు, కూరగాయలను తినడం గురించి నొక్కి చెబుతుంది. నియమం 1, ప్రతిరోజూ కనీసం ఒక గంట వ్యాయామం చేయాలని నొక్కి చెబుతుంది. నియమం 0, ఎలాంటి అనారోగ్యకరమైన ఆహారాలను తినకూడదని, ఆహరం వృాఎధా చేయటాన్ని సహించరాదని స్క్రీన్ సమయాన్ని తగ్గించాలని నొక్కి చెబుతుంది.8-5-1-0 ఆరోగ్య నియమావళి పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అనేక రకాలైన ఆందోళనలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాక్టికల్ రూల్ యొక్క ప్రకటన లివ్ బెటర్ అండ్ ఘూజ్ బెటర్ క్యాంపెయిన్ మరియు కంట్రీ డిలైట్ యొక్క నమ్మకానికి అనుగుణంగా ఉంది. కంట్రీ డిలైట్ మెరుగైన ఆహార ఎంపికల ద్వారా జనాభాకు ఆరోగ్యకరమైన జీవనశైలిని తెలియపరచడం మరియు ప్రోత్సహించడంలో ముందంజలో ఉంది. ఫుడ్ ఫ్యూచర్ ఫౌండేషన్ యొక్క సీఈఓ , ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ మాజీ సీఈఓ అయిన పవన్ అగర్వాల్ మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు యొక్క సంరక్షకులుగా, మన భవిష్యత్తును రూపొందించడంలో పిల్లల ఆరోగ్యం యొక్క కీలక పాత్రను మేము గ్రహించాము. అందుకే మేము వారి కోసం ఆరోగ్యం మరియు క్షేమానికి సంబంధించిన 8-5-1-0 నియమాన్ని రూపొందించాము. ఈ ఆరోగ్య నియమాల్ని దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు పెద్ద ఎత్తున చేరవేయాలని మరియు పాఠశాలలు ఈ ఆరోగ్యకరమైన ఫార్ములాలను అర్థం చేసుకోవడంలో మరియు అవలంబించడంలో సహాయపడాలని కంట్రీ డిలైట్ మరియు ఫుడ్ ఫ్యూచర్ ఫౌండేషన్ కోరుకుంటున్నాయి. కొత్త హెల్త్ రూల్‌పై వ్యాఖ్యానిస్తూ, కంట్రీ డిలైట్ సహ వ్యవస్థాపకుడు సీఈఓ చక్రధర్ మాట్లాడుతూ, భారతదేశం మరింత మెరుగ్గా జీవించడంలో సహాయం చేయడమే కంట్రీ డిలైట్ యొక్క మిషన్ . పవన్ అగర్వాల్‌తో కలిసి పని చేసి 8-5-1-0 నియమాన్ని ప్రవేశపెట్టడానికి మేము చాల ఉత్సహాంగా ఉన్నాము. మేము (కంట్రీ డిలైట్) 8-5-1-0 సూత్రాన్ని మనస్ఫూర్తిగా స్వీకరించాము భారతదేశ భవిష్యత్తుకు మూలస్తంభాలైన నేటి బాలల అభ్యున్నతికి (మెరుగైన, ఆరోగ్యకరమైన, ఎక్కువ కాలం మరింత సంతృాఎప్తికరమైన జీవితాలను గడపడానికి కోసం )కృాఎషి చేస్తున్నాము.

# అందరూ ఓటెయ్యాలి...ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలి

## ప్రజాస్వామిక పరిరక్షణ వేదిక పిలుపు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప అవకాశం మరో రకంగా వరం ఓటు. ప్రజల కోసం, ప్రజలే చేత, ప్రజల యొక్క పాలన..మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించింది. కానీ ఇప్పుడేం జరుగుతోంది. ఓటు వేయడం మీ వంతు. పాలించడం మా వంతు అనే స్థాయికి చేరింది. అది మారాలి. ప్రజలే దేవుళ్లు అనుకునే నాయకత్వం ఎంపిక చేసుకోవాలి. అందుకు ప్రజలంతా తప్పక ఓటు వేయాలి. అనే నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణ వేధిక ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టు సంఘం జాతీయ అధ్యక్షుడు కే. కోటేశ్వరరావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిష్పాక్షికంగా, నిర్భయంగా, నిజాయితీగా ఓటు వేయాలి. ప్రలోభాలకు లోనైన వ్యక్తి ప్రశ్నించే హక్కును కోల్పోతాడు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఒక్క సారి ఓటు వేసి చూడు నిత్యం నాయకుడు జనం మధ్యలో వుంటాడు. జనం కోసం పని చేస్తాడు. లేకుంటే మళ్లీ ఎన్నికల నాడే వస్తాడు. మళ్ళీ మళ్ళీ నోటుతో ఓటు కొంటాడు. జనాన్ని మర్చిపోతాడు. ఓటును అమ్ముకునే వారు అభివృాఎద్ధి గురించి నిలదీసే హక్కు కోల్పోతారు. జనానికి నోటు అలవాటు చేసిందే నాయకుడైనా.. ఆ నాయకుడి నోటును కాదనుకుంటే చాలు అభివృాఎద్ధి మన ముంగిట్లో వాలుతుందన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు, మలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన సామాజిక వేత్త, పాశం యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టు ప్రశ్నించాలి. ఆ ప్రశ్నే ఆయుధంగా ముందుకు సాగాలి. ప్రశ్నతోనే తెలంగాణ సమాజంలో చైతన్యం నింపాలన్నారు. మన ఆయుధం.. ఓటు వినియోగంతో ప్రజా స్వామ్యం పరిపూర్ణం. అవినీతి రహిత సమాజ నిర్మాణం ముందు ఓటరు దగ్గర నుంచే, ఓటు నుంచే మొదలుకావాలి. అధికారానికి, పెత్తనానికి అలవాటు పడిన రాజకీయ నాయకులు ప్రజల చేతిలో నోటు పెట్టి జనం నెత్తిన వారి చేతినే భస్మాసుర హస్తం చేస్తున్నారు. ప్రశ్నించలేని సమాజాన్ని తయారు చేసుకొని ఊరేగుతున్నారు. ప్రజలను మభ్యపెట్టి మాయచేసి, స్వార్థపూరిత ప్రయోజనాల కోసం వ్యవస్థను తాకట్టుపెడుతున్నారు. జనం నెత్తిమీద తాండవమాడుతున్నారు. ఇది మారాలి. నాయకత్వం అనేది సేవా గుణం నుంచి ఉద్భవించాలి. కానీ నేడు పెత్తనం నుంచి వచ్చే ఒత్తిడి బానిసలను చేసేదిగా మారిపోయింది. అనంతరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, విద్యావంతమైన సమాజ నిర్మాణం జరిగినా, నాయకులను ప్రశ్నించే తత్వం ఎవరిలోనూ పెరగడం లేదు. ప్రతి వ్యక్తి నాకెందుకు అనుకుంటే తెలంగాణ వచ్చేదే కాదు. సకల జనులు ఏకమై, ఒకటే గొంతుకై, జన విధానములో తెలంగాణ అయి, రణ నినాదం చేసి తెలంగాణ సమాజం కొట్లాడింది. అలాంటి తెలంగాణలో ఎన్నికల వేళ ఓటు చైతన్యం రావాలి. అందుకు బాధ్యతాయుతమైన పౌరులు కదలాలి. బద్ధకం వదలాలి. పోలింగ్ రోజు మన కోసం, తెలంగాణ భవిష్యత్తు కోసం ఓటు వేయాలి. సినిమా కోసం గంటల తరబడి ఎదురుచూసే యువత, ఓటు కోసం ఒక్క రోజు, పది నిమిషాల సమయం కేటాయించినా చాలు. ఓటు వేసి మన కర్తవ్యం నెరవేర్చితే చాలన్నారు. అనంతరం బిఎస్. రాములు మాట్లాడుతూ ఈ తరానికి ఏమైంది. ఇప్పటికీ పల్లెల్లో ఓటు వేయలేకపోతే బతికున్నా వచ్చినట్లు లెక్క అనుకునేవారు చాలా మంది వున్నారు. కానీ పట్టణాలలో, ముఖ్యంగా హైదరాబాదు లాంటి నగరాలలో కనీసం 40 శాతం ఓటింగ్ జరగడం లేదు. పోలింగ్ రోజు సెలవు దొరికిందని కొందరు విహారాలు చేస్తున్నారు. కొందరు గడప దాటకుండా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇంకా కొంత మంది రోజంతా మద్యపాన సేవనం కోసం సమయం ఖర్చు చేస్తున్నారు. . ఈ కార్యక్రమంలో బి. హరినాథ్,సి.హెచ్. వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రవికుమార్, రాజు నరసింహ, కన్నగౌడ్, వులిపలువుల ఆనందం, నారాయణరావు, హనుమాండ్లు, సుబ్రహ్మణ్యం, రఘునందన్, ప్రసాద్, సత్తార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకుందాం

### -మంచి నాయకుడిని ఎన్నుకుందాం -ప్రజాస్వామ్యాన్ని పరిరక్షింకుందాం

### -సామాజిక సేవకులు, మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ చైర్మన్ చేపూరి శంకరయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక సేవకులు, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ చైర్మన్ చేపూరి శంకరయ్య కోరారు. తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా పాలించే సరైన నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల రోజు సెలవు దినం కాదని ప్రజలకు సుపరిపాలనను అందించే పాలకులను ఎన్నుకునే రోజుగా గుర్తించాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజా స్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే సరైన నాయకుడిని ఎన్నుకునే విషయంలో ప్రజలు ఆలోచించాలని, నాయకులు కల్పించే ఆశలకు, ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవడం కోసం తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని చేపూరి శంకరయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంచి సమాజ నిర్మాణం కోసం ఆలోచించి ఓటు వేయాలని, ప్రతి ఒక్కరు మరో నలుగురుకి చెప్పి ఓటు వేయించాలని కోరారు.

## 'పోలింగ్ బూత్‌లో వెలుగు బాగా ఉండేలా చూడండి'-పూసరాజు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః పోలింగ్ బూత్‌లో వెలుగు బాగా ఉండేలా చూడాలి అని ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు కోరారు. గుర్తులు కన్పించేలా ఓటు వేసే చోట మంచి వెలుగు ఉండాలని కోరారు.రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.
-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# అభివృద్ధి ప్రదాత దేవిరెడ్డికే మా మద్దతు

### శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిరంతరం ప్రజల మధ్య ఉంటు ప్రజా సంక్షేమం కోసం పరితపించే అభివృద్ధి ప్రదాత ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, తెలంగాణ శివస్వాముల రాష్ట్ర అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ సూచించారు. సాహెబ్‌నగర్‌లోని శివాలయంలో శ్రీమల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములు, అయ్యప్పస్వాములు ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్‌రె డ్డికి మద్దతు ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మాణించుకున్నట్లు శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌గౌడ్ తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో సుమారు 20 వేల మంది స్వాములు ఉన్నారని స్వాములంతా ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న అభివృద్ధి ప్రధాత దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## బిసి ముఖ్యమంత్రిని ప్రకటించిన బిజెపికి మద్దతు పలుకుదాం

### రాష్ట్రీయ లోక్ జనశక్తి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఏ.ఎస్. శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణలో బిసి ముఖ్యమంత్రిని చేస్తామని ఏ రాజకీయ పార్టీ ప్రకటించకున్నా ఒక్క బిజెపి మాత్రం బిసిల ఆత్మ గౌరవాన్ని గమనించి బిజెపి గెలిస్తే బిసిని ముఖ్యమంత్రి ని చేస్తామని ప్రకటించడం హర్షణీయమని అందుకోసం బిసిలంతా బిజెపికి మద్దతు ప్రకటిం చాలని రాష్ట్రీయ లోక్ జనశక్తి గ్రేటర్ హైదరాబాద్ అద్యక్షులు ఏ.ఎస్. శ్రీనివాస్ సూచించారు. ఈ అవకాశాన్ని బడుగులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఒక జాతీయ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 77 సంవత్సరాల తరువాత బిసిని ముఖ్యమంత్రి చేయాలనే తలంపుతో ముందుకు రావడం పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఆహ్వానించాలని, ముఖ్యంగా బిసి సంఘాలు మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని ఏ. ఎస్. శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బిసిలు స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటుతున్నప్పటికి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కాకపోవడానికి వారిలో ఐక్యత లేకపోవడమే అని ఎంతో మంది మేధావులు ఎన్నో సభలు, సమావేశాలలో ప్రకటించడం జరిగిందని, ఇప్పటికైనా బిసిలు ఐకమత్యంతో బిసిని ముఖ్యమంత్రి చేయాలని ఈ అవకాశం కల్పిస్తున్న బిజెపికి మద్దతు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. బిసి సంఘాలు, బిసి ఐక్య వేదిక ప్రతినిదులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని శ్రీనివాస్ కోరారు. బిసిల సమగ్రాభివృద్ధి కోసం ముందుకు వచ్చిన బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ నాయకులు, కార్యకర్తలంతా బిజెపికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని,పార్టీలో ఉన్న యావత్ బిసి, ఎస్సీ, ఎస్టీ, అగ్రవర్ణ పేదలు, మైనార్టీలు తెలంగాణ రాష్ఠంలో బిసిని ముఖ్యమంత్రిని చేసే పార్టీకి సహకరిస్తామని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న 24 ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో అత్యధిక శాతం బిజెపి ఎమ్మెల్యేలను గెలిపించడానికి పూర్తి మద్దతు ప్రకటిస్తు సహకరిస్తామని, అదే విధంగా బిసి సోదరులందరు తమ ఓటు హక్కు ద్వారా బిసిని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా ఏ.ఎస్. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా టీజీవో కోశాధికారి పుల్లెంల రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కోశాధికారి ,ఉప్పల్ ఆర్డీవో పుల్లెంల రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఆత్మీయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ పుల్లెంల రవీందర్ గౌడ్ ను శాలువతో సత్కరించి ,బొకేను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆత్మీయుల సమక్షంలో కేకును కట్ చేసి జన్మదినాన్ని వేడుకగా జరిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టిజిఓ తరఫున చురుకైన పాత్ర వహించి, తెలంగాణ ఆవిర్భావంలో తనదైన పాత్ర వహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. స్నేహశీలి ,మృాఎదుస్వభావి అయిన పుల్లెంల రవీందర్ గౌడ్, గౌడ జాతిలో ఎంతోమంది బిడ్డలకు తనదైన సహాయం చేస్తూ జాతి అభివృాఎద్ధికి తోడ్ప డుతున్న వ్యక్తి అని అన్నారు. ఇటువంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపు కోవా లని అంబాల నారాయణ గౌడ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్య క్రమం లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిఎస్ అంబటి శ్రీనివాస్ గౌడ్, పి ఆర్ ఓ వెంకట్ ,అఖిల భారతీయ గౌడ సంఘం అధ్యక్షులు వేములయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోండి

### -మలక్‌పేట్‌లో ఈ సారి భారీగా ఓటింగ్ శాతం పెరుగాలి

### - మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: మలక్పేట్ లో ఈ సారి రాష్ట్రంలోనే అత్యదిక శాతం ఓటింగ్ కావాలని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కను వినియోగించు కోవాలని కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఐదేళ్లకు ఒక సారి ఓటు అనే ఆయుధాని ఉపయోగించి మన ప్రాంతాని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేసే వారిని ఎంచుకోవాలని సూచించారు. భయం విడండి, పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. మీ కోసం పోలీసులు ఉన్నారు... ధైర్యంగా బయటకు వచ్చి ఓటు వేయాలని అక్బర్ విన్నవించారు. ప్రజా స్వామ్యములో ఓటు కు ఉన్న ప్రాధాన్యత మరే దానికి లేదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. అందరు ఓటు హక్కు ను వినియోగించకపోవడంతో అస్మార్థులు చట్టసబలకు వెళుతున్నారని, ఇది ప్రజాస్వామ్యయానికి గొడ్డలి పెట్టు అని ఆందోళన వ్యక్తం చేశారు. దయచేసి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించు కొని ప్రజాస్వామ్యాని కాపాడాలని అక్బర్ కోరారు.

## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోండి

### యకుత్ పురా ఎంబీటి అభ్యర్థి అంజాద్ ఉల్లా ఖాన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : యకుత్పురా లో ఈ సారి రాష్ట్రంలోనే అత్యదిక శాతం ఓటింగ్ కావాలని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కను వినియోగించు కోవాలని ఎంబీటి అభ్యర్థి అంజాద్ ఉల్లా ఖాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఐదేళ్లకు ఒక సారి ఓటు అనే ఆయుధాని ఉపయోగించి మన ప్రాంతాని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేసే వారిని ఎంచుకోవాలని సూచిం చారు. భయం విడండి, పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. మీ కోసం పోలీసులు ఉన్నారు... ధైర్యంగా బయటకు వచ్చి ఓటు వేయాలని అంజాద్ ఉల్లా ఖాన్ విన్నవించారు. ప్రజా స్వామ్యములో ఓటు కు ఉన్న ప్రాధాన్యత మరే దానికి లేదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. అందరు ఓటు హక్కు ను వినియోగించకపోవడంతో అస్మార్థులు చట్టసబలకు వెళుతున్నారని, ఇది ప్రజాస్వామ్యయానికి గొడ్డలి పెట్టు అని ఆందోళన వ్యక్తం చేశారు. దయచేసి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించు కొని ప్రజాస్వామ్యాని కాపాడాలని అంజాద్ ఉల్లా ఖాన్ కోరారు.

## లాగోస్ ఫ్రీ జోన్ వద్ద టాటా ఇంటర్నేషనల్ నైజీరియాలో కార్యకలాపాల విస్తరణ



హైదరాబాద్: మేజర్ న్యూస్: లాగోస్ ఫ్రీ జోన్ తో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా నైజీరియాలో కార్యకలాపాలను విస్తరించేందుకు టాటా ఇంటర్నేషనల్ సిద్ధమైంది. టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ సేన్ సమక్షంలో టాటా ఆఫ్రికా హోల్డింగ్స్ లిమిటెడ్, లెన్ బ్రాండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ప్రాంతం పట్ల కంపెనీ నిబద్ధతలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. నాలుగు దశాబ్దాలుగా విస్తరించి ఉన్న గొప్ప వారసత్వంతో, టాటా ఇంటర్నేషనల్ ఆఫ్రికన్ ఖండంలోని ఆర్థిక రంగానికి కీలక సహకారాన్ని అందిస్తోంది. 2006లో, టాటా ఇంటర్నేషనల్ నైజీరియాలో కార్యకలాపాలను స్థాపించింది మరియు అప్పటి నుండి దేశంలో టాటా యొక్క వ్యాపార నీతి మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత పట్ల నిబద్ధత యొక్క ప్రధాన విలువలను సమర్థిస్తూ గణనీయమైన కృాఎషి చేసింది. ఆఫ్రికాలో నాణ్యమైన ఉత్పత్తులు మరియు నైతిక వ్యాపార కార్యకలాపాలకు పర్యాయపదంగా ఉన్న బ్రాండ్గా, టాటా ఇంటర్నేషనల్ లాగోస్ ఫ్రీ జోన్లో చేరడానికి ఉత్సాహంగా ఉంది. ఈ వ్యూహాత్మక చర్య నైజీరియా మరియు విస్తృాఎత ఆఫ్రికా ఖండంలో వృాఎద్ధికి ఆజ్యం పోయడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది అని టాటా ఇంటర్నేషనల్‌వ్రా ఆనంద్ సేన్ చెప్పారు.

## ఓటును సద్వినియోగం చేసుకోండి-ముఠాగోపాల్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఓటును సద్వినియోగం చేసుకుని ఓటు ఉన్నవాళ్ళంతా తప్పకా పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా ముషీరాబాద్ నియోజకవర్గంలో తనను ప్రజలు గెలిపిస్థారనే ధీమా వ్యక్తం చేసారు ముఠాగోపాల్. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## ఓటింగ్ శాతం పెరగాలి-ఎం.అంజన్‌కుమార్ యాదవ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ముషీరాబాద్‌లో ఓటింగ్ శాతం పెరగాలని ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకా వినియోగించుకోవాలని ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం. అంజన్‌కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో కోరారు. తన గెలుపు పై ఆయన ధీమా వ్యక్తం చేసారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## ప్రజాశ్రేణులను కలిసిన సీపీఎం, బీఎస్పీ పార్టీలు...





ముషీరాబాద్ నియోజకవర్గం బీఎస్పీ అభ్యర్థి పోచగారి నరేందర్, సీపీఐ (ఎం) అభ్యర్తి ఎం. దశరథ్ లు ప్రధాన పార్టీలకు ధీటుగా గత 15రోజులుగా ప్రచారం చేసాయి. స్థానిక సమస్యలపై పోరుచేస్తూ వాటి పరిష్కారాలకు మరింత ముందుకు తీసుకుపోతామనే హామీలతో ప్రచారం పర్వంలో ముందుకు వెళ్ళాను. ముషీరాబాద్‌సీపీఎం అభ్యర్థి ఎం.ద శరథ్‌కు మద్దతుగా జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఎన్నికల ప్రచారసభలో పాల్గొనడం విశేషం. ప్రజాశ్రేణులను సీపీఎం, బీఎస్పీ పార్టీలు ప్రజాశ్రేణులను కలవడంలో విజయంసాధించాయనే చెప్పాలి. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

**ముషీరాబాద్ ఓటింగ్ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలు....**

మొత్తం ఓటర్లు 301788, మహిళలు 146607, పురుషులు 155168, ఇతరులు 13, ఈవీఎం లు 289,, ఎక్స్‌ట్రా ఈవీఎం లు 91, ఎన్నికల సిబ్బంది 1500, సమస్యాత్మక పోలింగ్ సెంటర్ లు 12(పోలింగ్ బూత్ లు 30), పోలీస్ సిబ్బంది 500, సెక్టోరియల్ రూట్ 26.. సిబ్బంది 26, అభ్యర్థులు 31 ముషీరాబాద్ /మేజర్ న్యూస్ :

## ఈ శీతాకాలంలో మీ చర్మాన్ని పొడిబారకుండా టోన్ చేసే సున్నితమైన ఫేస్‌వాష్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ సబ్బు సల్ఫేట్ లేని సున్నితమైన ఎక్స్ ఫోలి యేటింగ్ ఫేస్ వాష్ అన్ని చర్మ రకాల వారికి అను వైనది. పండ్ల మూలంగా లభించే ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లతో, హైపర్ పిగ్మెంటేషన్‌కు గురయ్యే చర్మానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది చర్మం ఎగువ ఉపరితలంపై పనిచేస్తుంది. మీ చర్మ సంరక్షణ పాలనకు ఆదర్శవంతమైన ప్రారంభం. స్థిరమైన వినియోగం మీ చర్మాన్ని పొడిబారకుండా చూసుకోవడంలో, మృాఎదువైన, ప్రకాశవంతంగా మరియు సమానంగా ఉండే చర్మాన్ని బహిర్గతం చేయడంలో సహాయపడుతుంది. మీరు ఈ శీతాకాలంలో మీ చర్మ సంరక్షణ దినచర్యను సర్దుబాటు చేసుకుంటే, ఈ సున్నితమైన, తేలికపాటి సూత్రీకరణ మీ చర్మానికి కొత్త బెస్ట్ ఫ్రెండ్ అవుతుంది.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియూగించుకోవాలి

### అవోప జిల్లా కార్యదర్శి జయకుమార్



కూకట్ పల్లి,మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియూగించుకోవాలని కూకట్ పల్లి కి చెందిన ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషన్స్ (అవోప) మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎల్లకొండ జయకుమార్ గుప్త బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగే పోలింగ్ లో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వేయాలన్నారు. రాష్ట్ర అభివృాఎద్ధి, భవిషత్తును నిర్ణయించే ఓటు నమోదును ఎవ్వరూ విస్మరించవద్దన్నారు. ఎన్నికల అధికారులు ఇప్పటికే పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అదే విధంగా పోలింగ్ స్టేషన్ల వద్ద సి.సి.కెమెరాల పర్యవేక్షణ తో పోలీస్ బందోబస్తును సైతం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఓటర్ స్లిప్ తో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకువచ్చి ఓటు నమోదు చేసుకోవాలని జయకుమార్ విజ్ఞప్తి చేశారు.

## నిన్ను అసెంబ్లీకి పంపే బాధ్యత మాదే

ఖైరతాబాద్ మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ ముగిసిన కూడా కాంగ్రెస్ అభ్యర్థి విజయ రెడ్డి ఇంటికి ఓటర్లు వచ్చి నిన్ను మేము ఖచ్చితంగా గెలిపించుకుంటాము ఎందుకంటే నువ్వు కార్పొరేటర్ గా ఉండి ఖైరతాబాద్ ని ఎంత బాగా అభివృాఎద్ధి చేశావో చూశాక నిన్ను ఎమ్మెల్యే గెలిపించుకునే బాధ్యత మాపై ఉందని ప్రతి ఒక్క ఓటరు విజయ రెడ్డికి హామీ ఇచ్చారు గతంలో గెలిచిన దానం నాగేందర్ కానీ చింతల రామచంద్ర రెడ్డి గారి ఖైరతాబాద్ కి చేసింది ఏమీ లేదని నువ్వు వస్తేనే ఖైరతాబాద్ అభివృాఎద్ధి చెందుతుందని పీజేఆర్ లాగా నువ్వు కూడా ప్రజల పక్షాన నిలిచి మా కష్టాలు తీరుస్తావని ఆశతో నిన్ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది గత నాయకులు మమ్మల్ని మభ్యపెట్టి మా ఓట్లతో గెలిచి మమ్మల్ని నటెట్లో ముంచారని మీరు వస్తేనే మీ పథకాల వల్ల మా జీవితాలు చిగురుస్తాయని కాంగ్రెస్ గవర్నమెంట్ ని ఖచ్చితంగా అధికారులు తీసుకొచ్చి సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకి అందేలా చూడాల్సిన బాధ్యత మీపై ఉంది కాబట్టి మిమ్మల్ని మేము ఖచ్చితంగా గెలిపించుకొని అసెంబ్లీకి పంవుతామని హామీ ఇస్తున్నామని ఎంతోమంది ఓటర్లు విజయ రెడ్డి ఇంటికి వచ్చి తమ మద్దతు తెలిపారు

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గ ఉద్యమకారుడు టిఆర్ఎస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ కల్సి ఆనంద్ తన విఅనుచరులతో కలిసి గాంధీభవన్లో కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మధుయాష్కిగౌడ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఇతర నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు వీరితోపాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజ్ షాద్ అనిల్,సూర్య కిరణ్ గౌడ్, విజయ్ కుమార్, పండరీనాథ్ మరియు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు, కాంగ్రెస్ లో చేరారు

# ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలి

★ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి




మ్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



పోలింగ్ సామాగ్రి తీసుకెళ్లడానికి హాజరైన పోలింగ్ అధికారులు

పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి పోలింగ్ అధికారులకు సూచించారు. బుధవారం పరిగి మినీ స్టేడియంలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... పోలింగ్ విధులను నిర్వహించే అధికారులందరూ సమిష్టిగా పనిచేసే పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లిన వెంటనే తమ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున సిబ్బంది ఉదయం ఐదు గంటలకు కేంద్రాల్లో ఉండాలని తెలిపారు. ఉదయం 5-30 గంటలకు మాక్ పోలింగ్ కచ్చితంగా నిర్వహించాల ని కలెక్టర్ తెలిపారు. మాక్ అనంతరం సిఆర్సి చేసి, వి ప్యాట్‌ల నుండి స్లిప్పులను తొలగించి మాక్ పోలింగ్ సర్టిఫికేటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు తప్పనిసరిగా పోలింగ్‌ను మొదలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ క్రమంలో రెండు గంటలకు ఒకసారి చొప్పున కచ్చితమైన రిపోర్టును ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకో వాలని కలెక్టర్ సూచించారు. రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియలు ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ ను చదువుకుంటూ పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వివిధ శాఖలు కూడా అప్రమత్తంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను



సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిగి రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, డివైఎస్ఓ హనుమంతరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య



మృతి చెందిన రాజు
(ఫైల్ ఫోటో)

వికారాబాద్ రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే... హైదరాబాద్‌లోని మియాపూర్‌కు చెందిన రాజు(20) వికారాబాద్‌లోని కొంపల్లి లో గల పాలిటెక్నికల్ కళాశాలలో ఎలక్ట్రానిక్ కమ్యునికేషన్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఎన్నికల విధులు నిర్వహించేందుకు కళాశాల అద్యాపకులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లారు. కాగ కొంత మంది కళాశాల విద్యార్థులు కూడా వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో తమ తమ నివాసాలకు వెళ్లారు. రాజు గురువారం కళాశాలలో ఎవ్వరు లేని సమయంలో వంట గదిలోని ఫాన్‌్కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వంట గదిలో చూసిన గమనించిన అద్యాపకులు కళాశాల ప్రధానోపాధ్యాయుల కు సమాచారం ఇవ్వగా అతను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజు ఆత్మహత్య చేసుకకోవడానికి గల కారణాలను సేకరిస్తున్నారు. ఈ మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటు వేయడానికి వెళుతూ అనంత లోకాలకు



పూడూరు మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః ఓటు హక్కును వినియోగించుకోవడానికి హైదరాబాద్ నుండి తమ సొంత గ్రామానికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళ దుర్మరణం చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం... పద్మమ్మ (48) గ్రామం పోలేపల్లి మండలం కొడంగల్‌కు చెందిన వారిగా గుర్తించారు. బైకును గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలపాలై రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతుంటే స్థానికులు సహాయంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుడు చందుపట్ల ధర్మారెడ్డి కారు ధ్వంసం

## మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనుచరుల పనేనన్న ధర్మారెడ్డి పోలీసులకు ఫిర్యాదు




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ధర్మారెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 29): మండలంలోని ఎదులాబాద్‌కు చెందిన ఎఫ్ఎస్‌సిఎస్ డైరక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చందుపట్ల ధర్మారెడ్డి కారును మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. తన ఇంటి ఆవరణలో పార్కింగ్ చేసిన ఉంచిన కారు వెనక, ముందు వైపు అద్దాలను రాళ్లతో కొట్టి పగులగొట్టారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అనుచరుల పనేనని ఈ మేరకు పోలీసులకు బుధవారం ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, చేసిన సేవలు గుర్తించిన ప్రజలు మరోసారి గెలిపించుకునేందుకు సిద్ధం కావడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆయన అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నార ని దీని కారణంగా మల్లారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్న తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. దమ్ముంటే ఎదురుగా వచ్చి ఢీకొనాలి తప్ప దొంగచాటుగా దెబ్బకొట్టడం పిరికిపంద చర్యయని అన్నారు. తనకు మాజీ ఎమ్మెల్యే, అతడి అనుచరుల నుండి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలన్నారు. ఎమ్మెల్యేగా పని చేసిన సుధీర్‌రెడ్డి నియోజకవర్గానికి చేసిందేమి లేదని, పార్టీ మారి బీఆర్ఎస్‌పై, అభ్యర్థిపై అవాకులు చవాకులు పేల్చడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, ఆయన కొడుకును జడ్పీ చైర్మన్‌గా చేసి ఆదరించారని, పార్టీమారి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని, జడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో పాటు గన్‌మెన్‌లను వదులుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆమనగల్లులో పోలింగ్‌కు సర్వం సిద్ధం



ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ 29 ఆమనగల్లు మండలంలో శాసనసభ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సిబ్బంది బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు పోలీస్ భద్రత మధ్య ఈవీఎంలతో చేరుకున్నారు. గురువారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే ఎన్నికల కోసం అధికారులు సిబ్బంది తమ తమ ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి పాఠశాలలో ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సఖి మహిళా పోలింగ్ కేంద్రాలను కమిషనర్ శ్యాంసుందర్ పరిశీలించారు. కేంద్రాలలో మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.



## కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాలని

# ఆలయంలో దర్గాలో ప్రత్యేక పూజలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ 29 కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ బుధవారం ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండా ఆంజనేయ స్వామి ఆలయంలో ఎంపీపీ అనిత, ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్, వార్డు సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆమనగల్లు పట్టణంలో ముస్లిం మైనార్టీ నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం స్థానిక జలాలుద్దీన్ దర్గాలో పాతియాలు, దువా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో మేడిగడ్డలో వార్డు సభ్యులు రవీందర్ నాయక్ తావూరియా సూర్య కృాఎష్ణ హరిలాల్ విజయ రాథోడ్ భాస్కర్ పత్యా చంద్రు పాండు సీతు ఆమనగల్లు లో మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ గౌస్ మోయినుద్దీన్ ఖాదర్ ఖాద్రి అబ్దుల్ రహీం మహబూబ్ అలీ అబ్దుల్ కరీం బాబా రఫీ జహంగీర్ మెకానిక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

